RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

సంపుటి : 02 | సంచిక : 277 | 29 శనివారం ఆగష్టు 2026 | ఎడిటర్ : పొగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు మండలాల వారిగా విలేఖరులు కావవలెను ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

## నియోజకవర్గాల విజన్ ప్లాన్.. పనితీరుకు అదే ప్రామాణికం: సీఎం



**రాజధాని వాయిస్ అమరావతి, ఆగస్టు 28** :రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్' పనితీరుకు ప్రామాణికంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళిక అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అద్భుత ఫలితాలు సాధించగలమని ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో పాటు యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.నియోజకవర్గాల వారీగా నిర్దిష్ట విజన్ ప్లాన్‌ను రూపొందించుకుని అమలు చేయడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా జరుగుతోందని, ఈ వినూత్న కార్యక్రమానికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ప్రతి రంగంలో వృద్ధి సాధించేలా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలైనప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడు అద్భుత ఫలితాలు వస్తాయని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి లభించిన - మిగతా 2లో..

## అమరావతిలో క్వాంటమ్ యూనివర్సిటీ..

**అమరావతిలో దేశపు తొలి క్వాంటమ్, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు**

**రూ.730.7 కోట్ల ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం, కేంద్రం నిధులు**

**సెప్టెంబర్ 2026 నుంచి తొలి విద్యా కార్యక్రమాలు ప్రారంభం**

**క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్ రంగాల్లో కోర్సులు, పరిశోధనలు**

**పరిశోధనలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చడమే అసలైన సవాల్**



**రాజధాని వాయిస్ అమరావతి, ఆగస్టు 28** : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మరో చారిత్రక మైలురాయిని అందుకోబోతోంది. భవిష్యత్ సాంకేతికతకు చిరునామాగా నిలిచే కీలక ప్రాజెక్టుకు వేదిక కానుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా క్వాంటమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీలకు అంకితమైన పూర్తిస్థాయి యూనివర్సిటీ క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ఆమోదముద్ర వేసింది. ఈ పరిణామంపై ఎన్డీటీవీ మీడియా సంస్థ విస్తృతమైన, విశ్లేషణాత్మక కథనం వెలువరించింది. ఈ ప్రాజెక్టు వివరాల్లోకి వెళితే, మొత్తం రూ.730.7 కోట్ల అంచనా వ్యయంతో ఈ యూనివర్సిటీ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తుంది. ఐదేళ్ల కాలానికి అవసరమైన పూర్తి నిధులను కేంద్ర ప్రభుత్వమే గ్రాంట్ల రూపంలో సమకూర్చడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రత్యేకత. అమరావతిలో 8.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

**భారత్ లక్ష్యాలకు అనుగుణంగా..**

కేవలం విద్యకే పరిమితం కాకుండా విద్య, పరిశోధన, సెమీకండక్టర్ టెక్నాలజీ, స్టార్టప్‌ల ప్రోత్సాహం, అధునాతన నైపుణ్యాల కల్పన వంటి బహుళ లక్ష్యాలతో ఈ సంస్థను ఏర్పాటు మిగతా 2లో..

## పోలవరం జలహారతికి సర్వం సిద్ధం

**- సెప్టెంబర్ 2 పర్యటనపై సమీక్ష - అధికారులకు మంత్రి అనిత సూచనలు**

**- గోదావరి జలాలకు ఘన స్వాగతం - చారిత్రాత్మక ఘట్టంగా కార్యక్రమం**



**రాజధాని వాయిస్ అనకాపల్లి, ఆగస్టు 28** :సెప్టెంబర్ 2న పాయక రావుపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పోలవరం జలహారతి కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి జిల్లా అధికారులతో సమావేశమైన ఆమె, కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన ప్రతి అంశంపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటన సందర్భంగా నిర్వహించనున్న పోలవరం జలహారతి కార్యక్రమాని కి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున రవాణా, భద్రత, తాగునీరు, పార్కింగ్, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు

## రాష్ట్రపతి భవన్‌లో రాఖీ వేడుకలు

**- విద్యార్థులతో రక్షాబంధన్ జరుపుకున్న రాష్ట్రపతి**

**- ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా రాఖీ పండుగ**



**రాజధాని వాయిస్ న్యూఢిల్లీ, ఆగస్టు 28** : రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో వివిధ పాఠశాలలు, సంస్థలకు చెందిన చిన్నారులు, విద్యార్థులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, రాష్ట్రపతి కూడా వారికి ఆశీస్సులు అందించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యత కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికే పరిమితం కాదని అన్నారు. ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యతలను ప్రతిబింబించే పండుగగా రక్షాబంధన్ నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతర వ్యక్తులతో కూడా ఈ బంధాన్ని పంచుకోవచ్చని తెలిపారు. రాఖీ అనే పవిత్ర దారం ప్రేమ, సంరక్షణ, - మిగతా 2లో..

## ఏపీ గ్రీన్ చైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ

**- అరణ్య విస్తరణ లక్ష్యంతో కీలక పదవిలో జనసేన నేత**

**- మంగళగిరి అరణ్యభవన్‌లో అధికారిక కార్యక్రమం**

**- 2047 నాటికి 50 శాతం హరిత విస్తీర్ణమే లక్ష్యం**



**రాజధాని వాయిస్ మంగళగి** : జనసేన పార్టీ శాసన మండలి సభ్యుడు కొణిదెల నాగబాబు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రీచ్ మెంట్ (ఏపీ గ్రీన్) సొసైటీ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన సతీమణి పద్మజతో కలిసి పాల్గొన్నారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా వేదపండితులు నాగబాబుకు వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధికి సంబంధించిన కీలక కార్యక్రమాలను - మిగతా 2లో..

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం చంద్రబాబు

**- బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ఆత్మీయ సందర్శన**

**- సీఎంకు రక్షాబంధన్ శుభాకాంక్షలు వెల్లువ**

**- సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగ**



**రాజధాని వాయిస్ అమరావతి** : పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ - మిగతా 2లో..

## ఒంగోలులో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

**- 20 మంది ప్రముఖులకు ఘన నివాళి**

**- ఒంగోలు గిత్త విగ్రహం కూడా ఆవిష్కరణ**

**- మహనీయుల ఆశయాలు భావితరాలకు చేరాలన్న ఆకాంక్ష**

**- మంత్రి నారా లోకేష్**



**రాజధాని వాయిస్ ఒంగోలు, ఆగస్టు 28** : సమాజానికి విశిష్ట సేవలందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆవిష్కరించారు. కిమ్స్ హాస్పిటల్ ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, నాయకులు హాజరయ్యారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన వారి ఆలోచనలు, త్యాగాలు, సేవలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా కొత్త తరాలు వారి జీవిత గాథలను తెలుసుకుని ఆదర్శంగా తీసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఒంగోలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ప్రసిద్ధ ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా - మిగతా 2లో..

## వైఎస్ జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు

**- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు**

**- మహిళా నేతల నుంచి జగన్‌కు శుభాకాంక్షలు**

**- అక్కాచెల్లెమ్మలకు ప్రత్యేక సందేశం**

**- సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష**



**రాజధాని వాయిస్ తాడేపల్లి:** రక్షాబంధన్ పర్వది నాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా నేతలు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నేతలు సంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని - మిగతా 2లో..

## గృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



**విజయవాడ, ఆగస్టు 28** :రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణ శాఖ చేపడుతున్న కార్యక్రమాల అమలుపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాఖ ఉన్నతాధికారులతో కలిసి వివిధ పథకాల పురోగతిని మంత్రి పరిశీలించారు. గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు మంత్రికి వివరించారు. నిర్మాణ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, నిధుల వినియోగం, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎక్కడైనా పనుల్లో జాప్యం ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వం పేదలకు గృహ వసతి కల్పనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు నాణ్యమైన ఇల్లు పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అందుతున్న సేవలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, నిర్మాణ దశలలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని మంత్రి అన్నారు. గృహ నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శాఖ అధికారులు వివిధ పథకాల అమలు స్థితిగతులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గృహహీనులకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

## రాష్ట్రపతి భవన్‌లో రాఖీ వేడుకలు



విశ్వాసానికి ప్రతీక అని రాష్ట్రపతి వివరించారు. కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా స్నేహితుల కు, మనకు ఇష్టమైన వ్యక్తులకు కూడా రాఖీ కట్టడం ద్వారా అనుబంధాలను మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. సమాజంలో పరస్పర సహకారం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఈ పండుగ దోహదపడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశాన్ని కూడా రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చెట్లకు కూడా రాఖీ కట్టే సంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉందని గుర్తుచేస్తూ, అది ప్రకృతిపట్ల మన బాధ్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు మన జీవితాలకు ఆధారం అని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్రపతి సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటు అలవరచుకోవాలని కోరారు. ప్రతి చిన్నారి కనీసం ఒక మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దితే పర్యావరణ పరిరక్షణకు గొప్ప తోడ్పాటు అందించిన వారవుతారని చెప్పారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రేమ, సోదరభావం, ప్రకృతి పరిరక్షణ అనే మూడు విలువలను జీవితంలో పాటించాలని రాష్ట్రపతి చిన్నారులకు సందేశం ఇచ్చారు. సమాజంలో అనుబంధాలను బలోపేతం చేయడంతో పాటు పర్యావరణాన్ని సంరక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతితో ముచ్చటించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఒంగోలులో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



గుర్తింపు పొందిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా ఈ విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు. ఒంగోలు సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ విగ్రహం నగరానికి మరో ఆకర్షణగా మారుతుందని అభిప్రాయపడ్డారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా చరిత్రను సజీవంగా ఉంచే ప్రయత్నం జరుగుతోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో చైతన్యం కలిగించేలా ఈ విగ్రహాలు సందేశాత్మకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఒంగోలు నగర అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మహనీయుల సేవలను గుర్తుచేస్తూ, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ఒంగోలు నగర చరిత్రలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం చంద్రబాబు



ప్రాముఖ్యతను గుర్తు చేశారు. సోదరభావం, పరస్పర గౌరవం, కుటుంబ బంధాలను బలోపేతం చేసే పండుగగా రక్షాబంధన్ ప్రత్యేకతను ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పీతల సుజాత, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీతతో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. వారు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.రాఖీ కట్టిన మహిళా నేతలతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్రంలో మహిళల సాధికారత, భద్రత, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. మహిళల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రిని కలిసి రాఖీలు కట్టారు. సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం పెంపొందాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆశీర్వచనాలు అందించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని కార్యక్రమంలో పలువురు నాయకులు పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మలు, సోదరుల మధ్య ప్రేమ, విశ్వాసం, రక్షణ భావనలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బంధాలు మరింత బలపడాలని, ప్రతి ఇంట ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యతతో సమాజం మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఏపీ గ్రీన్ చైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ



సమన్వయం చేసే బాధ్యతలను నాగబాబు చేపట్టడం విశేషంగా నిలిచింది.రాష్ట్రంలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఏపీ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఈ నియామకం జరిగినట్లు అధికారులు తెలిపారు. అటవీ సంపద పెంపు, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాల విస్తరణ, ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపు వంటి అంశాలపై కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక దృష్టి సారించనుంది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అటవీ మరియు వృక్ష విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ లక్ష్య సాధనలో ఏపీ గ్రీన్ సొసైటీ కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో వృక్షారోపణ, అడవుల సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.నాగబాబు బాధ్యతలు స్వీకరించడంతో ఏపీ గ్రీన్ కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని జనసేన నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి ప్రతి పౌరుడిని భాగస్వామి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. హరిత రాష్ట్ర నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అటవీ సంపదను పెంపొందించడం అవసరమని అధికారులు తెలిపారు. ఏపీ గ్రీన్ ద్వారా చేపట్టే కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలోనూ కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని నాగబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# నియోజకవర్గాల విజన్ ప్లాన్.. పనితీరుకు అదే ప్రామాణికం: సీఎం

ప్రజా స్పందనే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు.ఈ విజన్ ప్లాన్ అమలులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. సంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'డేటా లేక్' లోని సమాచారాన్ని విశ్లేషించుకోవాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఇప్పటికే 1.50 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేశారని తెలిపారు.ప్రభుత్వ లక్ష్యం కేవలం నగదు బదిలీ కాదని, లబ్ధిదారులను ఆర్థికంగా నిలబెట్టి వారిలో సాధికారత తీసుకురావడమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. P4 ప్రాజెక్టు ద్వారా పేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామనే భరోసా కల్పించాలన్నారు. జిల్లాలకు, నియోజకవర్గాలకు వస్తున్న పరిశ్రమలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా (గ్రౌండింగ్) ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారకుండా ఉండేందుకే 'తల్లికి వందనం', 'సంజీవని' వంటి పథకాలు తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగినా, పారదర్శకంగా పూర్తి చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేశామని, దీనిపై విమర్శలు వస్తే టీచర్లే స్వయంగా ఉద్యమించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలను మెప్పించగలిగితే వారి నుంచి సహకారం కూడా అదే స్థాయిలో ఉంటుందని సీఎం ఉద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటమ్ యూనివర్సిటీ..

చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "నేషనల్ క్వాంటమ్ మిషన్", "ఇండియా ఏఐ మిషన్", "ఇండియా సెమీకండక్టర్ మిషన్" వంటి కీలక కార్యక్రమాలకు అనుగుణంగా ఈ యూనివర్సిటీ పనిచేస్తుంది. పరిశోధనలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చేందుకు ఒక కీలక కేంద్రంగా (హబ్) దీనిని తీర్చిదిద్దనున్నారు.

**అంతర్జాతీయ స్థాయి వసతులు.. విస్తృత కోర్సులు**

ఈ క్యాంపస్‌లో సుమారు 1.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ క్వాంటమ్ రీసెర్చ్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ బ్లాక్‌ను నిర్మించనున్నారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెక్యూరిటీ, క్వాంటమ్ ఫోటోనిక్స్, క్రయోజెనిక్ సిస్టమ్స్, హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, క్లీన్‌రూమ్‌లు, నానో-ఫ్యాబ్రికేషన్, సెమీకండక్టర్/చిప్-డిజైన్ ల్యాబ్‌లు, డేటా సెంటర్లు, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక స్పేస్ వంటి ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉంటాయి.

ఇక్కడ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్, డిప్లొమా, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను అందించనున్నారు. ముఖ్యంగా క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, చిప్ డిజైన్, వీఎల్ఎస్ఐ, సెమీకండక్టర్ అసెంబ్లీ ఆ టెస్టింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి అత్యంత కీలకమైన సబ్జెక్టులలో కోర్సులు అందుబాటులో ఉంటాయి.

**సెప్టెంబర్ 2026 నుంచే ప్రారంభం**

ఈ ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 సెప్టెంబర్ నుంచే మొదటి విద్యా కార్యక్రమాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతిలో శాశ్వత క్యాంపస్ నిర్మాణం పూర్తయ్యేంత వరకు, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కేంద్రం నుంచి తరగతులు, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి ఐదేళ్లలో సుమారు 8,250 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీరిలో 1,650 మంది డిగ్రీ కోర్సుల ద్వారా, 6,600 మంది స్కిల్లింగ్/సర్టిఫికేషన్ ద్వారా లబ్ధి పొందనున్నారు. ఐదో సంవత్సరం నాటికి ఏటా సుమారు 3,913 మంది విద్యార్థులను చేర్చుకునే స్థాయికి ఈ సంస్థ చేరుకుంటుంది. క్యాంపస్‌లో 500 పడకల నివాస సదుపాయం, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సోలార్ పవర్, ఈవీ ఛార్జింగ్ వంటి పర్యావరణ హిత సౌకర్యాలు కూడా ఉంటాయి.

**'క్వాంటమ్ వ్యాలీ'గా అమరావతి**

ఈ ప్రాజెక్టుతో అమరావతి చుట్టూ ఒక టెక్ ఎకోసిస్టమ్‌ను నిర్మించి, దానిని 'క్వాంటమ్ వ్యాలీ'గా మార్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆకాంక్షలకు ఇది మరింత బలాన్ని చేకూరుస్తుంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 2026 ఫిబ్రవరిలోనే ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఐఐటీ తిరుపతి, ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ వంటి ప్రముఖ విద్యాసంస్థలతో కలిసి పనిచేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రణాళికలు రచిస్తోంది.అయితే, ఇలాంటి పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయడం ముఖ్యం అయినప్పటికీ, పరిశోధనలను ఆచరణాత్మక, వాణిజ్య నైపుణ్యాలుగా మార్చడమే అసలైన సవాల్ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వైఎస్ జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు





ఆకాంక్షించారు. అనంతరం జగన్ కూడా వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, ప్రేమ, అనురాగం, ఆత్మీయత, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మల పట్ల గౌరవం, బాధ్యత, రక్షణ భావనలను గుర్తు చేసే ప్రత్యేక వేడుకగా రక్షాబంధన్ నిలుస్తుందని తెలిపారు. సమాజంలో పరస్పర అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప సంప్రదాయంగా దీనిని అభివర్ణించారు.రాష్ట్రంలోని ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు, ప్రతి మహిళకు, ప్రతి బాలికకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. మహిళలు ఎల్లప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వారి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకున్నారు. ప్రతి కుటుంబానికి మహిళలే బలమని, వారి సంక్షేమం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని అన్నారు. మహిళల కృషి ప్రతి కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపిస్తోందని వైఎస్ జగన్ కొనియాడారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, సామాజిక సేవ తదితర రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మహిళలు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు.రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి బాలికకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని జగన్ ప్రార్థించారు. చిన్నారులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ, ప్రతి బాలికపై దేవుడి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ వారి రక్షణ, సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మహిళల భద్రత, గౌరవం కాపాడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాఖీ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగాయి. మహిళా నేతలు జగన్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన కూడా వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రేమ, అనురాగాలు, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ

- మహిళల భద్రత, గౌరవమే ప్రభుత్వ లక్ష్యం
- సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబాటు
- విద్య, ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి
- మహిళల అభివృద్ధే సమాజ ప్రగతికి బాట



**నెల్లూరు, రాజధాని వాయిస్** : రక్షాబంధన్ పండుగ సందర్భం గా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అనేది కేవలం సోదరుడు చేతికి రాఖీ కట్టించుకునే సంప్రదాయం మాత్రమే కాదని, ప్రతి అక్కాచెల్లెమ్మకు అన్నగా, తమ్ముడిగా అండగా నిలబడి వారి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యతను గుర్తు చేసే పండుగ అని పేర్కొన్నారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల ప్రతిభను వెలికితీసి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మహిళల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి మహిళ ఎదుగుదలను నెల్లూరు అభివృద్ధిలో భాగంగా భావిస్తూ తాను పనిచేస్తున్నానని మంత్రి నారాయణ అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి అక్కాచెల్లెమ్మకు, మాతృమూర్తులకు రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి నారాయణ తన సందేశాన్ని ముగించారు. కుటుంబాల్లో ఆనందం, సంతోషం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రక్షాబంధన్ పండుగ మహిళల పట్ల గౌరవాన్ని మరింత పెంపొందించే సందర్భంగా నిలవాలని ఆయన అభిలషించారు.

# పోలీసు సోదరులకు రాఖీ కట్టిన హోంమంత్రి

- రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆత్మీయ కార్యక్రమం
- పోలీసుల సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- కుటుంబాలకు దూరంగా విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి భరోసా
- మహిళల భద్రతకు కట్టుబడి ఉన్నామని స్పష్టం





**అమరావతి, రాజధాని వాయిస్** : : రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీసు సోదరులకు స్వయంగా రాఖీలు కట్టి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా ఉంటూ సమాజ రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసుల త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోంమంత్రి అనిత, రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, పరస్పర నమ్మకం, గౌరవం, భద్రతకు ప్రతీక అని అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు ఎప్పుడూ ముందుండే పోలీసు సిబ్బంది సమాజానికి నిజమైన రక్షకులని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రశాంతంగా జీవించేందుకు పోలీసు శాఖ చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి కృషిని గుర్తించి సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.పోలీసు ఉద్యోగం సాధారణ విధి కాదని, అనేక సందర్భాల్లో వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి ప్రజాసేవకు అంకితమవ్వాల్సి వస్తుందని హోంమంత్రి పేర్కొన్నారు. పండుగలు, కుటుంబ వేడుకలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది సమాజ భద్రత కోసం చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. అలాంటి వారికి రాఖీ కట్టడం ద్వారా వారు ఒంటరివారు కాదని, రాష్ట్ర ప్రజలందరూ వారి వెన్నంటే ఉన్నారనే సందేశాన్ని అందించాలనేదే తన ఉద్దేశమని వివరించారు. మహిళల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అనిత స్పష్టం చేశారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ మరింత సమర్థంగా పనిచేస్తోందని తెలిపారు. మహిళలపై నేరాల నివారణ, వేగవంతమైన చర్యలు, భద్రతా వ్యవస్థల బలోపేతం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీసు కుటుంబాలను కూడా మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి కుటుంబ సభ్యులు అందించే సహకారం కూడా ఎంతో విలువైనదని పేర్కొన్నారు. పోలీసు కుటుంబాలు సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. పోలీసు సిబ్బంది అవసరాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం నిరంతరం ముందుంటుందని హామీ ఇచ్చారు. రాఖీ వేడుకల సందర్భంగా పోలీసు సిబ్బంది కూడా హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సేవలను గుర్తించి ప్రత్యేకంగా ఆత్మీయత చూపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పోలీసు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి అక్కాచెల్లెమ్మ సురక్షితంగా ఉండాలని, ప్రతి పోలీసు కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ హోంమంత్రి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# వరలక్ష్మీ వ్రతంలో మహిళలతో మంత్రి అనిత

- నక్కపల్లిలో ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు – 4 వేల మంది మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు
- పోలవరం ఎడమ కాలువపై కీలక వ్యాఖ్యలు – ఉత్తరాంధ్ర రైతాంగానికి గోదావరి జలాల వరం





**నక్కపల్లి, రాజధాని వాయిస్** :: నక్కపల్లిలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రత మహోత్సవంలో నాలుగు వేల మంది మహిళలతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, రాష్ట్ర ప్రజలందరికీ వరలక్ష్మీ దేవి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వరలక్ష్మీ వ్రతం భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ అని మంత్రి తెలిపారు. కుటుంబ సంక్షేమం, ఆయురారోగ్యాలు, ఆర్థికాభివృద్ధి కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. నక్కపల్లిలో వేలాది మంది మహిళలు ఒకే వేదికపై పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి అంశాలపై కూడా మంత్రి మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రహదారులు, తాగునీరు, సాగునీటి వసతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి వేగంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేరుకోవడం రైతాంగానికి చారిత్రాత్మక మలుపు అవుతుందని మంత్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు ఇది శాశ్వత పరిష్కారంగా మారనుందని చెప్పారు. గోదావరి జలాలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల స్థాయిలు కూడా మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.ఉత్తరాంధ్ర అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు కీలకమని పేర్కొన్న మంత్రి, ఈ ప్రాంత రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉందన్నారు. నీటి లభ్యత పెరగడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోలవరం ఎడమ కాలువకు సంబంధించిన కీలక కార్యక్రమం జరగనుందని మంత్రి అనిత వెల్లడించారు. ఆ కార్యక్రమంతో ఉత్తరాంధ్ర ప్రజల కలల సాకారానికి మరో ముఖ్యమైన అడుగు పడనుందని పేర్కొంటూ, రాష్ట్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# నాగబాబుకు సీఎం శుభాకాంక్షలు

- ఏపీ గ్రీన్ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ
- సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నాగబాబు
- పర్యావరణ లక్ష్యాల సాధనకు సహకారం అందించాలని ఆకాంక్ష





**అమరావతి, రాజధాని వాయిస్** : : ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్) కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు శుక్రవారం సతీసమేతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం రాష్ట్ర పరిపాలనలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. నాగబాబు కొత్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెంపు, హరితాభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రకృతి సంపదను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఏపీ గ్రీన్ కీలక వేదికగా నిలుస్తోందని సీఎం పేర్కొన్నట్లు సమాచారం. ఈ దిశగా నాగబాబు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఏపీ గ్రీన్ సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం, అటవీ సంపద విస్తరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టనున్న ట్లు అధికారులు చెబుతున్నారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ మరియు వృక్ష సంపదను 50 శాతానికి పెంచాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనలో ఏపీ గ్రీన్ కీలక పాత్ర పోషించనుంది. నాగబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ముఖ్యమంత్రిని కలవడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. జనసేన పార్టీకి చెందిన ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, పర్యావరణ రంగంలో కీలక బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా ఆయనపై రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసం ఉంచిందని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.సమావేశంలో రాష్ట్ర హరితాభివృద్ధి కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థల భాగస్వామ్యంతో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిం చినట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం నాగబాబు రాష్ట్ర హరితాభివృద్ధి లక్ష్యాల సాధన కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం కూడగట్టేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్రాన్ని మరింత పచ్చదనంతో నింపే దిశగా ఏపీ గ్రీన్ కార్యక్రమాలు ముందుకు సాగనున్నాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# మహిళా కార్యకర్తలతో లోకేష్ రాఖీ వేడుక

- ఒంగోలులో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం
- మహిళా కార్యకర్తల నుంచి రాఖీలు కట్టించుకున్న మంత్రి
- అనుబంధం, ఆప్యాయతపై భావోద్వేగ వ్యాఖ్యలు
- కార్యకర్తల ప్రేమే తనకు బలమన్న లోకేష్







**ఒంగోలు, రాజధాని వాయిస్** : :రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలులో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మహిళా కార్యకర్తలతో కలిసి ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్యకర్తలు మంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ప్రతిగా లోకేష్ కూడా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమం మొత్తం కుటుంబ వాతావరణాన్ని తలపించేలా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నారా లోకేష్, రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, బాధ్యతలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు తన ప్రజా జీవితంలో ముందుకు సాగే శక్తిని ఇస్తాయని అన్నారు. రాజకీయాల్లో ప్రజలతో ఏర్పడే బంధం కుటుంబ అనుబంధానికి ఏమాత్రం తీసిపోదని వ్యాఖ్యానించారు.తోబుట్టువులు లేకపోయినా మహిళా కార్యకర్తలు తనను సొంత అన్నగా, తమ్ముడిగా ఆదరిస్తున్నారని లోకేష్ భావోద్వేగంగా చెప్పారు. "మీరు నన్ను సొంత అన్న, తమ్ముడిలా ప్రేమిస్తున్నారు. మీరే నా అక్కలు, నా చెల్లెళ్లు. మీరు చూపిస్తున్న ఆప్యాయత, అందిస్తున్న అండదండలే నాకు కొండంత బలం" అని పేర్కొన్నారు. ఈ మాటలు అక్కడ ఉన్న మహిళా కార్యకర్తలను భావోద్వేగానికి గురిచేశాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళల పాత్ర అత్యంత కీలకమని లోకేష్ అన్నారు. కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అమూల్యమని కొనియాడారు. మహిళల సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి మహిళ గౌరవంగా, స్వాభిమానంతో జీవించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.రక్షాబంధన్ పండుగ ద్వారా సమాజంలో పరస్పర గౌరవం, భద్రత, బాధ్యతల విలువలు మరింత బలపడతాయని మంత్రి పేర్కొన్నారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. మహిళల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి మహిళ తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్యకర్తలు కూడా మంత్రికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లోకేష్ చూపుతున్న చొరవను అభినందిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ సందర్భంగా ఏర్పడిన ఈ ఆత్మీయ వాతావరణం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల ప్రేమాభిమానాలతో మరింత బాధ్యతతో పనిచేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# మూడేళ్ల కొడుకును బ్రిడ్జిపైనే వదిలి.. గోదావరిలో దూకేసిన దంపతులు

**పశ్చిమ గోదావరి, రాజధాని వాయిస్** : : కన్నప్రేమను కాదనుకుని ఓ జంట తీసుకున్న కఠిన నిర్ణయం తీవ్ర విషాదాన్ని నింపింది. తమ మూడేళ్ల కుమారుడిని గోదావరి నది బ్రిడ్జిపై ఒంటరిగా వదిలేసి, దంపతులు నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన పశ్చిమ గోదావరి జిల్లాలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, భీమవరానికి చెందిన దొడ్డ సాయి (29), దొడ్డ శిరీష (28) దంపతులు గురువారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తమ మూడేళ్ల కుమారుడితో కలిసి స్కూటర్‌పై గోదావరి నదిపై ఉన్న వంతెన వద్దకు చేరుకున్నారు. అనంతరం, కన్నకొడుకును అక్కడే వదిలేసి, ఇద్దరూ నదిలోకి దూకేశారు.వంతెనపై పసిబాలుడు ఒంటరిగా ఏడుస్తుండటాన్ని గమనించిన అటుగా వెళుతున్న ప్రయాణికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాలుడిని సురక్షితంగా తమ సంరక్షణలోకి తీసుకున్నారు. దంపతులు వదిలివెళ్లిన స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వెంటనే స్థానిక ఈతగాళ్లు, సహాయక సిబ్బంది సహకారంతో గోదావరి నదిలో గాలింపు చర్యలు ప్రారంభించారు. దంపతుల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. అయితే, వారు ఈ దారుణ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగు వారిని విచారించి వివరాలు సేకరిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే వారు బలవన్మరణానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. దొడ్డ సాయి ఓ ప్రైవేటు ఆసుపత్రి అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది.ఇటీవల రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీ రాజ్ ఇంజినీర్ కుటుంబం గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు, ప్రస్తుత ఉదంతానికి ఎటువంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దర్యాప్తు పూర్తయితే గానీ ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## మంత్రి లోకేష్‌కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు.ఆగస్టు 28 రాజధాని వాయిస్ :రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో వేడుక నిర్వహించారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచులకు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నుల పండుగలా బోనాలు

### ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో అంకాలమ్మకు ముక్కు బడులు



కారంపూడి.ఆగస్టు 28రాజదాని వాయిస్ :పల్నాటి ప్రజలకొంగు బంగారం, కోరిన కోరికలు తీర్చే తల్లి వీర్ల అంకాలమ్మకు శుక్రవారం కన్నుల పండుగలా బోనాల సమర్పించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలు అమ్మవారికి బోనాల సమర్పించడం ఆనవా యితీ. ముదిరాజ్ సామాజిక వర్గం ఆధ్వర్యంలో వీర్ల అంకాల మ్మకు బోనాల సమర్పించారు. ఇందిరా గాంధీ బొమ్మ వద్దనుండి కుంకుమబండి, బోనాలతో దేవాలయం వరకు చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలతో, డీజెలతో మారు మోగిపోయింది. యువత కేరింతలు డాన్సులతో దద్దరిల్లింది.వర్షాలు సానుకూ లంగా కురిసిపంటలు సమృద్ధిగా పండాలన పూజలు చేశారు. వ్యాపారాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - మాచర్ల మున్సిపాలిటీ హెచ్చరిక



మాచర్ల.ఆగస్టు 28 రాజధాని వాయిస్ :పట్టణ పరిధిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. పట్టణంలోని ఖాళీ స్థలాల్లో రాళ్లు పాతడం, కంచెలు వేయడం, రేకుల షెడ్లు లేదా శాశ్వత నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఆక్రమణలకు పాల్పడిన వారు తక్షణమే స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని, లేనిపక్షంలో మున్సిపాలిటీ చట్టం-1965 ప్రకారం ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే ఆక్రమణలను కూల్చివేస్తామని పబ్లిక్ నోటీస్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్ ప్రజావసరాల దృష్ట్యా ప్రభుత్వ భూములను కాపాడటంలో ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి, పట్టణ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు.

## రీ-సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ సంజన సింహ



నరసరావుపేట.ఆగస్టు 28 రాజధాని వాయిస్ :శుక్రవారం సాయంత్రం రీసర్వే పురోగతి పైన జాయింట్ కలెక్టర్ సంజన సింహ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవోలు, సర్వే అధికారులు మరియు తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ మండలాల్లో చేపడుతున్న ఫీల్డ్ స్థాయి పనులు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, లక్ష్యాల సాధనపై అధికారులతో చర్చించారు.రీ-సర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా రీ-సర్వే లక్ష్యాలను సాధించేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.అలాగే పిజిఆర్ఎస్ లో వచ్చే సర్వే సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## పది రోజుల్లోగా ఓటర్ల సవరణ హియరింగ్ పూర్తి చేయాలి కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



బాపట్ల.ఆగస్టు 28రాజధాని వాయిస్ :సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ హియరింగ్ ప్రక్రియను ఎలాంటి పెండింగ్ లేకుండా పది రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ నుంచి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 1,59,116 మందికి నోటీసులు జారీ చేశామని, ప్రతి ఏఈఆర్వో రోజుకు 250 హియరింగ్‌లు నిర్వహించి, బీఎల్‌వోల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. లాగిన్‌లలోని దరఖాస్తుల పరిష్కారానికి ఉదయం, రాత్రి షిఫ్టుల్లో సిబ్బందిని కేటాయించాలని సూచించారు. 24 గంటల్లో తక్కువ పనితీరు కనబరిచిన పీవీ పాలెం మండల అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో డీపీవో ఎల్.ప్రభాకర్ రావు, సమన్వయ విభాగం పర్యవేక్షకులు షఫీ పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



పిడుగురాళ్ల.ఆగస్టు 28 రాజధాని వాయిస్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపల్ సుప్రియల ఆధ్వర్యంలో విద్యార్థినులు తోటి విద్యార్థులకు సామూహికంగా రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అనేది కేవలం రక్తసంబంధానికే పరిమితం కాకుండా ప్రేమానురాగాలు, విశ్వాసం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతీయ సనాతన సంప్రదాయంలో రాఖీ కట్టడం ద్వారా సోదరీమణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామనే భరోసా లభిస్తుందని ఆయన విద్యార్థులకు వివరించారు.

## శ్రీ సిమెంట్ మైనింగ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

### భారీగా మోహరించిన పోలీసు బలగాలు
### కొనసాగుతున్న కాచవరం గ్రామస్తుల ఆందోళన



కారంపూడి.ఆగస్టు 28 రాజధాని వాయిస్ :కారంపూడి మండల పరిధిలోని శ్రీ సిమెంట్ మైనింగ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాచవరం గ్రామస్తులు గత ఐదు రోజులుగా చేపట్టిన నిరసన మరింత ఉధృతమైంది.మైనింగ్‌లో జరిగే భారీ పేలుళ్ల కారణంగా తమ ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర నీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గతంలో ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చలేదని వారు వాపోయారు.రెండు రోజుల క్రితం గురజాల ఆర్డీవో మురళి, డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, అప్పటివరకు పనులు నిలిపివేయాలని సూచించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.అయితే పనులు తిరిగి కొనసాగడంతో ఆగ్రహించిన గ్రామస్తులు, మహిళలతో సహా పెద్ద సంఖ్యలో తరలివచ్చి మైనింగ్ వద్ద నిరసనకు దిగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. తమ సమస్య పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. విషయమై యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది.

## జగన్‌కు మరోసారి లోకేష్ సవాల్

- చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్న
- వైసీపీపై విమర్శల వెల్లువ
- ఒంగోలులో టీడీపీ కార్యకర్తల సమావేశం
- కార్యకర్తలకు ఐక్యతా పిలుపు



ఒంగోలు, ఆగస్టు 28 రాజధాని వాయిస్ :: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి బహిరంగ సవాల్ విసురుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలోని పలు అంశాలపై చర్చించేందుకు జగన్ సిద్ధమైతే ఎక్కడికైనా రావడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు చర్చకు ఆహ్వానిం చినప్పటికీ స్పందన రాలేదని లోకేష్ పేర్కొన్నారు. పులివెందు లలోనైనా, తాడేపల్లిలోనైనా చర్చకు వేదిక సిద్ధం చేయాలని సవాల్ విసిరారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై వాస్తవాలను బయ టపెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రజల ముందే చర్చ జరగాలని కోరారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ వంటి అంశాలపై అవగాహన లేని వారు తనకు నీతులు చెప్పడం ఆశ్చర్యంగా ఉందని లోకేష్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలు, నియామకాల వ్యవహారాలు, యువత సమస్యలపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తులో సానుకూల ఫలితాలను ఇస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలతో అనుబంధాన్ని పెంచాలని లోకేష్ సూచించారు. టీడీపీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగితే పార్టీ మరింత బలపడుతుందని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ టవర్స్ లక్కీడ్రా పారదర్శకంగా నిర్వహణ

హైదరాబాద్, ఆగస్టు 28 రాజధాని వాయిస్ :: హైదరాబాద్ మహానగరం లోని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబ ంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ పథకంలో కుల, మత, రాజకీ యాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. మీడియా, ప్రజల సమక్షంలో లక్కీడ్రా నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాంపల్లి, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కేటాయింపునకు లక్కీడ్రా నిర్వహించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్, రాజేంద్రనగర్ పరిధిలోని లక్ష్మీగూడ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి స్వయంగా పాల్గొని డ్రా తీశారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకరణలో వాసవీ అమ్మవారు

### వేటపాలెంలో భక్తిశ్రద్ధలతో 108 రూపాయి బిళ్లల పూజ



వేటపాలెం ఆగస్టు 28రాజధాని వాయిస్ : : శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భ ంగా వేటపాలెం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో పత్తి నాగలక్ష్మి కుమారుడు పార్థసారథి సహకారంతో 102 మంది మహిళలు సామూహికంగా 108 రూపాయి బిళ్లలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాజేటి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ శ్రావణమాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.కార్యక్రమంలో వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, వైశ్య సంఘం, వాసవి మహిళా సంఘం, విరూపాక్ష యువజన సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి.. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు ఎస్సై రవీంద్ర



కర్లపాలెం ఆగస్టు 28రాజధాని వాయిస్ :బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు కర్లపాలెం పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. కర్లపాలెం -- బాపట్ల జాతీయ రహదారి 216 పై పాత నందాయపాలెం సమీపంలో శుక్రవారం సాయం త్రం ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదా రుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు ట్రాఫి క్ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచిం చారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగు తుందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు .రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్ర హెచ్చరించారు.

## మాచర్ల మున్సిపాలిటీ, మాచర్ల జెడ్పీటీసీ స్థానాలను ఎస్సీ రిజర్వుడు చేయాలని ఎస్సీ కమీషన్‌ను కోరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



పల్నాడు ఆగస్టు 28రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లాలోని మాచర్ల మున్సిపాలిటీ, మాచర్ల జడ్పిటిసి స్థానా లను ఎస్సీ రిజర్వుడు చేయాలని కోరుతూ ఎమ్మార్పిఎస్ నాయకులు మాచర్ల డానియల్, మాచర్ల రూబెన్, బొల్లెద్దుల మరియ బాబులు ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ కమిషన్ ను కలిసి మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం మాచర్ల పురపాలక సంఘంగా ఏర్పడినప్పటికీ నేటికీ మాచర్ల మున్సిపాలిటీని ఎస్సీ రిజర్వుడు చేయలేదని తెలిపారు.ఓపెన్ కేటగిరీలో ఎస్సీలకు అవకాశం దక్కనివ్వడం లేదని వాపొయ్యారు.వైసిపి ప్రభుత్వం లో మాచర్ల మున్సిపాలిటీ మరియు మాచర్ల జడ్పిటిసి స్థానాలు ఎస్సీ రిజర్వేషన్ అయినప్పటికీ నాటి నాయకు లు రద్దు చేయించినట్లు పేర్కొన్నారు. మాచర్ల పట్టణంలో, మండలంలో ఎస్సీ జనాభా 25 శాతం ఉందని, జనాభా ప్రాతిపదికన ఈసారి తప్పకుండా మాచర్ల మున్సిపాలిటీ, జడ్పీటిసి స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించి ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.

## మాచర్ల పట్టణంలో సర్వే నెంబర్ 1348లో సమగ్ర సర్వే జరిపించండి: ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి..

### ఆ భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి..




పల్నాడు ఆగస్టు 28రాజధాని వాయిస్ :: పల్నాడు జిల్లా లోని మాచర్ల పట్టణంలో ఉన్న సర్వే నెంబర్ 1348లో సమగ్రంగా సర్వే జరిపి పేద ప్రజలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని మాచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్, మాచర్ల డానియెల్, బొల్లెద్దుల మరియబాబులు శుక్రవారం కలెక్టర్ ను కోరారు.ఇదే సమస్యపై గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదుకు పరిష్కారం చూపినట్లు ఆర్ఎల్ నెంబర్ 202604275269 తో ఎండార్స్‌మెంట్ ఇచ్చారని అయినప్పటికీ అక్కడ రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పేద ప్రజలు తెలియక ఆ స్థలాలను కబ్జాదారుల వద్దనుండి కొనుగోలు చేసి అక్కడ నిర్మాణాలు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆ స్థలాలను కొనవద్దని అధికారులు దండోరా వేయించాలని,ఆ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని వినతి పత్రంలో వారు కోరారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com